# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, ఒక జెసిబి స్వాధీనం

శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జూలై 1

శ్రీకాళహస్తి పట్టణ సమీపంలోని స్వర్ణముఖి నది పరిసర ప్రాంతాలలో రాత్రిపూట అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నటువంటి ఒక జెసిబి మరియు మూడు ట్రాక్టర్లను శ్రీకాళహస్తి పట్టణ టు టౌన్ సిఐ నాగార్జున రెడ్డి మరియు సిబ్బంది గత ఆదివారం రాత్రి దాడులు చేసి సీజ్ చేయడం జరిగింది. సిజ్ చేసినటువంటి వాహనాలు రెవెన్యూ అధికారులకు పంపి తగిన జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి ఇసుకను జెసిబి లతో గాని, రాత్రిపూట ట్రాక్టర్లతో గాని అక్రమంగా తరలించిన ఎడల చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.




పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# ఏపీలోని పింఛన్ల పథకం దేశంలోనే ఒక చరిత్ర

## సర్వేపల్లి శాసనసభ్యులు... సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.







వెంకటాచలం, (పెన్ పవర్) జులై 01

వెంకటాచలం మండలం ఇస్కపాళెంలో గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ..,. టీడీపీ కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందజేస్తున్న పింఛన్ దేశంలోనే ఒక చరిత్ర. ఒక్కో లబ్ధిదారునికి ఏడాదికి రూ.48 వేలు నుంచి రూ.1.80 లక్షల వరకు పింఛన్ అందుతోంది. వృద్ధులు, వితంతవులకు అందిస్తున్న రూ.4 వేలను మొదట ఎన్టీఆర్ రూ.30తో ప్రారంభించారు. మొదటి సారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన సమయంలో రూ.30ని చంద్రబాబు నాయుడు రూ.70కి పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.70 నుంచి రూ.200కి పెంచడం జరిగింది. రూ.200 పింఛన్ ను చంద్రబాబు నాయుడు మూడో సారి సీఎంగా వ్యవహరించిన సమయంలో ఒకేసారి రూ.2000కి పెంచారు. రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు ఒకే సారి పెంచిన ఘనత కూడా చంద్రబాబు నాయుడిదే. రూ.4 వేలలో రూ.2830 పెంచిన ఖ్యాతి మన నాయకుడు చంద్రబాబు నాయుడికే దక్కుతుందిఅన్నారు. బీహార్ లో నెలకు రూ.400 పింఛన్ ఇస్తుండగా, ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు రూ.1100కి పెంచారు. కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల కోసం ఖర్చు పెడుతోంది. కొత్తగా వితంతువులకు కూడా ఈ నెల నుంచే పింఛన్ అందించబోతున్నారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే అందిస్తున్నారు. తల్లికి వందనం పథకం అమలులోకి తెచ్చి ఎంత మంది పిల్లలుంటే అందరికీ వర్తింపజేశారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలులోకి రానుంది. ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వ నిధులు రూ,6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందించనుంది. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఒక్క ఇస్కపాళెం పంచాయతీలోనే రూ.4 కోట్ల లబ్ధి చేకూరనుంది. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.121 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన వ్యవస్థలన్నింటిని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. నారా లోకేష్ బాబు కృషితో రాష్ట్రంలోని యువతకు లక్షలాదిగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికే దిక్సూచిగా నిలవనుంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు నాయుడు కషి చేస్తుంటే జగన్ రెడ్డేమో జైళ్ల పరామర్శల పేరుతో కాలం గడుపుతున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ ను సన్మానించిన శ్రీ కాళహస్తి భాజాపా నేతలు



శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జూలై1

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా పి.వి.ఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అమరావతి లోని పార్టీ కార్యాలయం నందు భాజాపా రాష్ట్ర మీడియా కార్యదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ నేతలు,కార్యకర్తలు కలసి ఆయనను ఘనంగా సన్మానించి శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవారి శేషవస్త్రములతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందించి, ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర భాజాపా పగ్గాలను సీనియర్ నేత, బిసీ నాయకులు అయిన పీ.వీ.ఎన్. మాధవ్ కి అప్పగించడం ఎంతో సంతోషకరం అని అన్నారు. ఆరెఎస్ ఎస్,భాజాపా నందు విద్యార్థి దశ నుండి మాధవ్ పనిచేస్తున్నారని,గతంలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీగా, శాసనమండలిలో ఫ్లోర్ లీడర్ గా నాడు వైకాపా ప్రజా వ్యతిరేక నిర్ణయాలని ప్రశ్నించడం, ప్రజలకు అండగా ఉన్నారని కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సభ్యులు ఎస్వీ రమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు కుప్ప ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు ఆర్. హరీష్ రెడ్డి, యువమోర్చా పట్టణ అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెద్దపాలెం రవి ఆచారి, చెందు రాయల్, సురేష్, నాని,బాగిర్తీ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల భూసేకరణ,నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





తిరుపతి,పెన్ పవర్, జూలై 1

జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయం చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఏ పి ఐ ఐ సి ప్యాకేజీ 5 , ఎ డి బి రోడ్లు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డెప్యూటీ తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటేరు పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

సచివాలయం సిబ్బంది పింఛన్లు క్రమం తప్పకుండా ప్రతి నెల లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





తిరుపతి,పెన్ పవర్, జులై 1

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుపతి రూరల్ ఓటేరు పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,59, 732 మంది ఫించన్ దారులకు సుమారు 111.45 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తిరుపతి రూరల్ ఓటేరు గ్రామ పంచాయితీ నందు మునెమ్మ వృద్ధాప్య పెన్షన్ రూ.4000, వితంతు పెన్షన్ కింద ఈశ్వరీ సుబ్రహ్మణ్యం రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, ఎంపిడిఓ రామచంద్ర, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సుకు తిరుపతి మేయర్‌ను ఆహ్వానించకపోవడం అన్యాయం

### కేంద్ర మంత్రికి తిరుపతి ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు



తిరుపతి – పెన్ పవర్, జూలై 1

హర్యానాలోని గురుగ్రామ్‌లో ఈ నెల 3, 4 తేదీల్లో "రాజ్యాంగం ప్రజాస్వామ్యం, జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషను ఆహ్వానించకుండా, డిప్యూటీ మేయర్‌ను నామినేట్ చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేయడంపై తిరుపతి పార్లమెంటు సభ్యులు డా.మద్దిల గురుమూర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖా మంత్రి మనోహర్ లాల్ కి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులోని అంశాలు పరిశీలిస్తే ... ఈ సమావేశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ విడుదల చేసిన జీవో ప్రకారం, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌ను ఈ సదస్సుకు పంపనున్నట్లు పేర్కొనడం, ప్రజా ప్రాతినిధ్య నిబంధనలను ఉల్లంఘించడమేనని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. "మేయర్‌గా ప్రజలచే నేరుగా ఎన్నికయ్యే వ్యక్తి, నగరానికి పూర్తి ప్రతినిధిగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాంటి అధికారిక హోదా కలిగిన వ్యక్తిని పక్కన పెట్టి డిప్యూటీ మేయర్‌ను ఎంపిక చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, నిబంధనలను ఉల్లంగించడమేనని ఎంపీ స్పష్టం చేశారు. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషా తిరుపతి నగరపాలక సంస్థకు మొట్టమొదటగా ఎన్నికైన మహిళా మేయర్, ప్రముఖ వైద్యురాలు, బీసీ యాదవ కమ్యూనిటీకి చెందినవారు కావడం విశేషం అని ఆయన తెలిపారు. ఆమె ఎన్నిక, సామాజిక న్యాయం, అలాగే పురుషులతో సమానంగా రాజకీయాల్లో మహిళలు రాణిస్తున్నారనేందుకు నిదర్శనమని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ఈ ఘటనపై కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖ తక్షణమే జోక్యం చేసుకొని, తిరుపతి మేయర్‌కు సదస్సుకు తగిన ఆహ్వానం అందేలా చూడాలని, అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎంపీ డిమాండ్ చేశారు.

# అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోండి-కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి – పెన్ పవర్, జూలై 1

నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో నిర్మిస్తున్న భవనాలు, నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరం లోని 45 వ వార్డు లోని శివజ్యోతినగర్, ప్రగతి నగర్, అయ్యప్ప కాలని, అంధుల శరణాలయం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను కార్పొరేటర్ అనీష్ రాయల్, వివిధ శాఖల అధికారులతో కమిషనర్ పరిశీలించారు. శివజ్యోతి నగర్ వద్ద వేసిన కొత్త రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేయడం, మద్యం సేవిస్తున్నారని, రోడ్లలో గుంతలు ఎక్కువగా ఉన్నాయి పూడ్చాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల సాయంతో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించి నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రగతి నగర్, అయ్యప్ప కాలనీల్లో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డులోని ఓరియన్ హోటల్ నుండి మురుగునీటి కాలువల్లో కలుస్తున్న వ్యర్థాలను అరికట్టి తగు చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసీపీ మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు



**నాయుడుపేట, పవర్ ప్రతినిధి, జూలై 1**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా పెట్టుకొని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఈరోజు అనగా ఒకటో తేదీ ఉదయం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం తిరుపతి జిల్లా సులూరుపేట శాసనసభ్యులు నెలవల డాక్టర్ విజయశ్రీ ఆదేశాల మేరకు నాయుడుపేట మండలం బిరద వాడ,శ్రీనివాసపురం,బట్టి విడత కాలనీలో,ఐదో డివిజన్ టిడిపి ఇన్చార్జ్,టిడిపి లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు చేతుల మీదుగా సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు.... ఈ కార్యక్రమంలో అధికారుల వీఆర్వో భక్తవత్సల రెడ్డి,డిజిటల్ అసిస్టెంట్ మునిశేఖర్, టిడిపి నాయకులు పనబాక గంగ బాబు,కుదిరి రవి ఉన్నారు.

## పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు,పెన్ పవర్,జులై 1**

గూడూరు పట్టణం, 14వ వార్డు నాలజాలమ్మ వీధిలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ లను పంపిణీ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్‌ను అందజేస్తూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిమి సివ,దయాకర్, భాస్కర్,కోడిపర్తి శ్రీధర్,కోడిపర్తి కల్పన, అరవింద్,అరుణ్, పలువురు అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో టిడిపి నేత బుజ్జా దుర్మరణం

**గూడూరు,పెన్ పవర్,జూలై 1:**



గూడూరు రెండో పట్టణ 27వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి బుజ్జా వెంకటసుబ్బయ్య రైలు ప్రమాదంలో దుర్మరణం చెందారు. గాంధీనగర్ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలి యని రైలు ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. మృత్యు దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలిం చి, కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## గూడూరులో ఘనంగా జాతీయ డాక్టర్ల దినోత్సవం



**గూడూరు, పెన్ పవర్, జులై 1**

తిరుపతి జిల్లా గూడూరులోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రముఖ డాక్టర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపూర్ణమ్మ, డాక్టర్ సుజిత, డాక్టర్ రమేష్, డాక్టర్ హరీష్ కుమార్ రెడ్డి, డాక్టర్ స్వాతి, డాక్టర్ హెలెన్ స్మైలేస్, డాక్టర్ రాజేష్ కుమార్ లు సన్మానం పొందారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, డాక్టర్లు మనకు పునర్జీవం ప్రసాదించే దేవుళ్లతో సమానం అన్నారు. 1991 నుంచి డాక్టర్ బి.సి.రాయ్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని భారత ప్రభుత్వం నిర్వహిస్తోందని, ప్రతి సంవత్సరం ప్రగతి సేవా సంస్థ వైద్య, నర్సుల సేవలకు గుర్తింపుగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జరీనా బేగం, డాక్టర్ రాజా, ఆర్ఎంఓ ప్రసన్న, బ్లడ్ బ్యాంక్ మౌలా, సేవా సంస్థ సభ్యులు వెంకటేశ్వరరావు, పెంచలయ్య, డిష్ నాగరాజు, యశ్వంత్, శీను, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాకు కంటపడిన నలుగురు గంజాయి సేవిస్తున్న దృశ్యం తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగింత

**తిరుపతి /పెన్ పవర్/జూలై 01**

జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., గారి ఆదేశాలతో గంజాయి స్థావరాలపై నిరంతరం ప్రతి రోజు స్పెషల్ డ్రైవర్ నిర్వహిస్తున్న తిరుపతి జిల్లా డ్రోన్ టీం మరియు స్పెషల్ పార్టీ పోలీసులు సిబ్బంది తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాడుబడ్డ గృహాలు, బంగ్లాలపై డ్రోన్ కెమెరాతో పగలు బీట్ నిర్వహిస్తున్న సమయంలో గ్రాండ్ రెడ్డేజ్ హోటల్ సమీపంలోనే పాడుబడ్డ బంగ్లాలో నలుగురు యువకులు గంజాయి సేవిస్తున్న దృశ్యం డ్రోన్ నిఘా కంటపడింది.వెంటనే అప్రమత్తమైన డ్రోన్ సిబ్బంది.. స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బందితో పాటు ఈగల్ ఈగల్ టీం కు సమాచారం ఇచ్చారు. ఐదుగురు సిబ్బంది గంజాయి సేవిస్తున్న వారిని ఎటూ వైపు పారిపోకూడా రెండు పక్కనల నుండి పట్టుకున్నారు.వారి వద్ద ఉన్న గంజాయి పికలుతో పాటు గంజాయి సేవించే వారి వివరాలు తీసుకుని స్థానికంగా ఉన్న తిరుచానూరు పోలీస్ స్టేషన్ కు నలుగురు ను అప్పగించడం జరిగినది.జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు గంజాయి సేవిస్తున్న యువకులకు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయడమైనది



.ప్రజలను జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేస్తూ మాదకద్రవ్యలకు అలవాటు పడి మీ జీవితాలను పాడుచేసుకొవద్దని మనవి చేస్తున్నాము అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు చేసుకుని చిన్న వయస్సులోనే మీ జీవితాలను ఛిదిమేసుకొవద్దని తెలియజేశారు.మొదట సరదాగా మారి... చివరకు వ్యసనం లాగా మారుతుందని,దానికి అలవాటు పడవద్దని యువతి, యువకులకు మనవి చేస్తున్నాము అని తెలిపారు.మీరు ఇలాంటి వాటికి అలవాటు పడి మానేయాలనుకుంటే.. ధైర్యంగా మా పోలీసు స్టేషన్స్ కు వస్తే మేము స్వయంగా రిహబిలిటేషన్ సెంటర్స్ కు పంపి వైద్య సిబ్బంది ద్వారా కౌన్సిలింగ్ ఏర్పాటు చేఇస్తాము అని తెలిపారు. యువతి, యువకుల బంగారు భవిష్యత్ మా పోలీసులకు ముఖ్యమనే సంగతి మర్చిపోవద్దని మనవి చేస్తున్నాము అని తెలిపారు. గంజాయి కు, డ్రగ్స్ కు అలావాటై వారు ఏ స్థాయిలో ఉన్న సరే మీరు స్థానిక పోలీస్ స్టేషన్ కు వస్తే మీలో మార్పు తీసుకురావడానికి మా వవంతు గా మీకు సహాయం చేసేందుకు ఎప్పుడూ ముందువరసలో ఉంటాము అని తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా ఎప్పటికప్పుడు తమ బిడ్డల గురించి, వారి నడవడిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ముఖ్యంగా పిల్లలతో ప్రేమగా మాట్లాడటంతో పాటు వారితో స్నేహితులు మాదిరితే ప్రతి విషయాన్ని మీతో షేర్ చేసుకుంటారని మనవి చేశారు. పోలీసు వారితో చేయి, చేయి, కలుపుద్దాం.... చేడు అలవాట్లలను తిరుపతి జిల్లా నుండి పారదోలద్దాం అని పిలుపునిచ్చారు.

## ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా..నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూలై 1**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం తలుపు తట్టి మరీ అవ్వ,తాతలకు పింఛన్లు పంపిణీ ద్వారా వృద్ధులు, వికలాంగులు,వితంతువులకు, కూటమి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కొనియాడారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం 6:30 కు తడ మండలం తడ కండ్రిగ గ్రామ పంచాయతీలోని అనపకుంట గ్రామం నందు పెన్షన్ లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే విజయ శ్రీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం సచివాలయం సిబ్బంది లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు అందజేయాలని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛలను పేదలకు అందించడమే వారి లక్ష్యం అని తెలిపారు.... అదేవిధంగా సూళ్లూరుపేట నియోజకవర్గం 6 మండలాల్లో నాయకులు,అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీలకు చెందిన కార్యకర్తలు మీ యొక్క ప్రాంత పరిధిలో అర్హులైన వారిని గుర్తించి సచివాలయం వద్దకు తీసుకుని వెళ్లి పెన్షన్ కోసం దరఖాస్తు చేయాలన్నారు. అంతేకాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు,అధికారులు, సచివాలయం సిబ్బంది,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక సమ్మె ద్వారా... మోడీ మెడలు వంచేందుకు సిద్ధం కండి.




**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూలై 1**

ఈ నెల 9వ తేదీన జరిగే అఖిల భారత కార్మిక సమ్మె ద్వారా మోడీ మెడలు వంచేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ కార్మిక సంఘాల నాయకులు మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమ్మెను జయప్రదం చేయడంలో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. దేశంలో మోడీ పాలన మొదలయ్యాక కార్మిక వర్గాలు అణచివేతకు గురియ్యాయనీ, కార్పొరేట్లకు ఎర్ర తివాచీ పరిచారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తీసుకురావడం మోడీ కుట్రలో భాగమన్నారు. ఏపీలో 10 గంటల పని విధానాన్ని అమలు పరచడం మోడీ, బాబు, పవన్ ల కార్పొరేట్ మైత్రీకి నిదర్శనమన్నారు. మోడీ విధానాలపై తిరగబడుకుంటే కార్మిక వర్గాల భవితవ్యం అంధకారమేనని హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు కత్తి రవి, మల్లి, ఐఎఫ్టీయూ నాయకులు జాకీర్, సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, వెంకటేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా డిమాండ్

**పలమనేరు పెన్ పవర్ జులై 01**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం 19 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పలమనేరు మున్సిపల్ కార్యాలయం వద్ద శిబిరంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో ఇంజనీరింగ్ కార్మికులు స్ట్రీట్ లైట్లు,వాటర్ వర్క్స్, టౌన్ ప్లానింగ్ లలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని,హెచ్ఆర్ పాలసీ అమలు చేస్తామని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని మీరు చెప్పిన సమస్యలే అడుగుతున్నారని దీనికి ఎందుకు మీన వేషాలు వేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు.ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంపు నిర్ణయం చేస్తే ఆగ మేఘాలతో అమలు అవుతాయని మరి నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ ప్రతిష్ట కాపాడుతున్న కార్మికుల పట్ల ఎందుకు నిర్లక్ష్యత వహిస్తున్నారని ప్రశ్నించారు.కార్మికుల పక్షపాతి అని చెప్పుకునే పాలకులు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా పక్షపాతి ఎలా అవుతారని ప్రశ్నించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఎనిమిది రోజులు పాటు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చర్చలకు పిలిచి సాధ్యసాధ్యాలను కూడా మాట్లాడకపోవడం దారుణం అన్నారు. ప్రజా ఆగ్రహం కాకముందే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని



లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ఉధృతం అవుతుంది అని హెచ్చరించారు. తర్వాత జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఇప్పటికే కార్పొరేషన్లు మున్సిపాలిటీలు అంధకారంలోకి వెళ్లాయని ఇక నుంచీ వాటర్ బంద్ అవుతుందని ఇదేదో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చేయడం లేదని తెలిపారు. నిరంతర ప్రజలకు సేవలు అందిస్తున్న మాకు ప్రజలందరూ కూడా మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్చలు ఆహ్వానించి సమ్మె ను విరమింప చేసే విధంగా వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలమనేరు ఇంజనీరింగ్ యూనియన్ రాజా, సోము,ప్రసాద్, ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## తిరుపతి సప్తగిరి నగర్ గంగమ్మ తల్లి దేవాలయంలో మహా వేద పండితులతో మహా చండి యాగం.



**తిరుపతి/పెన్ పవర్/జూలై 01**

తిరుపతి సప్తగిరి నగర్ గంగమ్మ తల్లి దేవాలయం కమిటీ వారు అమ్మవారి నాలుగో వార్షికోత్సవం మహోత్సవం సందర్భంగా, శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భాగంగా వేద పండితులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి అమ్మవారిని అలంకరించిన అనంతరం, ఉదయం గణపతి స్వామి పూజ,స్వస్తివాచనం కళాసాధారణ మరియు వేద పండితులచే చండీ హోమం, విశేష కళాభిషేకం నిర్వహించారు, అమ్మవారి దర్శనం కొరకు తిరుపతి నగర ప్రజలు, అనేక గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న అమ్మవారు భక్తులకు దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. సప్తగిరి నగర్ గంగమ్మ తల్లి దేవాలయం నాలుగవ వార్షికోత్సవ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 1**

శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హైదరాబాద్ లోని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రపంచ ప్రఖ్యాత కలంకారి శాలువాతో సత్కరించి, శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదాలను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బొజ్జల సుధీర్ రెడ్డి తో దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని, పార్టీ కోసం ఆయన చేసిన కృషి, నిబద్ధతను వారి కుమారుడుతో స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రి హోదాలో హైదరాబాద్ అభివృద్ధిలో ఆయన పోషించిన కీలకపాత్ర గుర్తుచేసుకున్నారు. గోపాలన్న అడుగుజాడల్లో నడిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తులు వసతి కోసం తెలంగాణ ప్రభుత్వం తరపున తెలంగాణ భవన్ నిర్మాణం కోసం ప్రతిపాదనను సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. త్వరలోనే భుమి కేటాయించేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. శ్రీ కాళహస్తి ప్రాంతంలో అంతర్జాతీయ ఖ్యాతిని పొందిన కలంకారి శాలువాను చూసి చాలా ఆనంద వ్యక్తం చేశారు. కలంకారి కళాకారులు ద్వారా తయారు చేసే కళంకారి వస్త్రాలు, కొయ్యబొమ్మలు విశిష్టతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కళంకారి వస్త్రాలు,కొయ్య బొమ్మలను ప్రోత్సహించడం కోసం అవసరమైన మద్దతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను సన్మానించిన ప్రముఖులు.

**కావలిపెన్ పవర్ జులై 1**

మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా కావలి ప్రభుత్వ వైద్యశాలలో ప్రవేట్ ప్రాక్టీస్ పెట్టుకొని పనిచేయుచున్న వైద్యులు జి. ప్రమీల కుమారి కంటి వైద్య నిపుణులు మరియు సి. విజయభాస్కరరావు ప్రముఖ చెవి, ముక్కు, గొంతు నిపుణులను తను కావలి పట్టణ ప్రజలకు చేస్తున్న సేవలను ప్రముఖ న్యాయవాది ఐ. సాయిప్రసాద్, లోక్సత్తా మాలకొండ రెడ్డి ఇరువురు వారి దంపతులను ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పేదలకు వైద్య సేవలు అందించేందుకు మీరు ముందు ఉంటారని, వారు చేస్తున్న సేవలు కొనియాడారు. దేవుని తర్వాత వైద్యులే దేవుడని ప్రజల నమ్మకం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్న వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### వైద్యులు లాభాపేక్ష తో కాకుండా సేవ దృక్పథంతో సేవలు అందించాలి

### నిబంధనలకు వ్యతిరేకంగా రోగుల నుండి అనధికారికంగా డబ్బులు వసూలు చేయరాదు

### రోగులకు సంతృప్తి స్థాయిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, పెన్ పవర్, జూలై 1 :**

తిరుపతి జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేసి రోగులకు సంతృప్తి స్థాయిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత వైద్యా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం పై జిల్లా డిస్పెనరీ కమిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము పేదలకు ఉచితంగా చికిత్స కోసం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, వైద్యులు లాభాపేక్షతో కాకుండా సేవ దృక్పథంతో సేవలు అందించాలి అని అన్నారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో భాగంగా ఎంపనెల్ చేయబడిన ప్రతి ఆసుపత్రి నిబంధనలు పాటిస్తూ, ట్రస్ట్ సూచించిన విధానాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు. రోగుల నుండి అనధికారకంగా డబ్బులు వసూలు చేసిన వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుతుందని తెలిపారు. రక్తపరీక్షలు, సీటీ స్కాన్ లాంటి స్కీమ్‌లో భాగమైన డయాగ్నొస్టిక్ సేవల విషయంలో ఆర్థోపెడిక్ కేసుల్లో రోగులను తప్పుదోవ పట్టించడం, ట్రస్ట్ నిబంధనలకు వ్యతిరేకంగా



అదనపు డబ్బులు వసూలు చేయరాదని అన్నారు. రోగుల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తన మరియు మౌలిక సదుపాయాల కల్పన తో పాటు ఆసుపత్రులలో రోగుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి అని అన్నారు. ట్రస్ట్ మార్గదర్శకాల ప్రకారం త్రాగునీరు, భోజనం, ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి కొన్ని హాస్పటల్ నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని రోగులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని అన్నారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన వారికి వారికి ఎన్టీఆర్ వైద్య సేవ కింద వారు జబ్బుకు సంబంధించి కవర్ అవుతుందా లేదా అనేది కచ్చితంగా తెలిపేలా చూడాలని తెలిపారు. రోగులను ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఖచ్చితంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం గురించి తెలియజేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ (ఆర్టీఎ) కేసులలో వైద్యం నిరాకరణ - స్కీమ్‌కు అర్హత ఉన్నప్పటికీ వైద్యం నిరాకరిస్తున్న సంఘటనలను పరిష్కరించాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ప్రమాణాలకు అనుగుణంగా హాస్పిటల్ కియోస్క్‌లను అప్‌గ్రేడ్ చేయడం, సరైన స్థలంలో ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. ఎల్.1 బయోమెట్రిక్ మరియు ఐరిస్ పరికరాల కొనుగోలు, లబ్ధిదారుల సక్రమ గుర్తింపును సులభతరం చేయడానికి మరియు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి అని తెలిపారు. డిశ్చార్జ్ అనంతరం ఔషధాలు ట్రస్ట్ నిబంధనల ప్రకారం రోగులకు అవసరమైన మందులు మరియు సహాయాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,జిల్లా సమన్వయ అధికారి మరియు జిల్లా మేనేజర్ కె. శివకుమార్, మరియు %ఖిజీ% ఎన్టీఆర్ వైద్య సేవా సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## ఏనుగుల దాడిలో మృతి చెందిన సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన కూటమి ప్రభుత్వం



**తిరుపతి/పెన్ పవర్/జూలై 01**

ఏనుగుల దాడిలో మృతి చెందిన సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన కూటమి ప్రభుత్వం. ఈరోజు తిరుపతి డిఎఫ్ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని డీఎఫ్ఓ వివేక్ కుటుంబ సభ్యులకు ఆ ఆర్థిక సాయం అందించారు. చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ దాసరిగూడెం కు చెందిన ఆర్. సిద్దయ్య కొద్దిరోజుల క్రితం ఏనుగుల దాడిలో మృత్యువాత పడ్డారు. ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. తిరుపతి డిఎఫ్ఓ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ,డీఎఫ్ఓ వివేక్ గారి చేతుల మీదుగా పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్, తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు.

## ప్రజల కంటికి కనిపించే నిజమైన దేవుళ్లు వైద్యులు మాత్రమే



**పలమనేరు పెన్ పవర్ జూలై 01**

ప్రజల కంటికి కనిపించే నిజమైన దేవుళ్లు వైద్యులు మాత్రమేనని పలువురు అభిప్రాయ పడ్డారు.సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని గంగవరం,పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యులు శ్రీనివాసులు, మల్లికార్జున రెడ్డి,లహరి, సర్తాజ్ లను వైద్యసిబ్బందితో బాటు ప్రజలు ఘనంగా సత్కరించారు.ప్రజలను తమ కంటికి రెప్పలా నిత్యం కాపాడుతున్న వైద్యుల ఋణం తీర్చుకొలేమని వ్యక్తలు అన్నారు.ఇందులో హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్, ప్రజలు మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికీ వంచన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**పలమనేరు పెన్ పవర్ జూలై 01,**

ఇంటింటికీ వంచన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం తాడేపల్లి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్రయువజన విభాగం సమావేశంలో వైసీపీ యువత రాష్ట్ర కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.సమావేశంలో జగన్మోహన్ రెడ్డి పలు సలహాలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం జగన్ మోహన్ రెడ్డిని కిషోర్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.



## గవర్నమెంట్ పి.హెచ్.సి లో నారాయణ ఈ క్యాంప్స్ విద్యార్థులతో డాక్టర్స్ డే వేడుకలు.

**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూలై 1**

సమాజంలో వైద్యుని పాత్ర చాలా గొప్పదని నారాయణ విద్యాసంస్థ ఉపాధ్యాయులు అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని నారాయణ విద్యా సంస్థకు చెందిన ఈ క్యాంప్స్ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు జూలై 1న గవర్నమెంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వైద్యులను సన్మానించడంతో పాటు,ధన్యవాద కార్డులు, పుష్పగుచ్ఛాలు అందించారు.చిన్నారులు "డాక్టర్ సేవలు - దేవుని రూపం" అనే భావనను నాటికలు,పాటలు మరియు డ్రాయింగ్స్ ద్వారా తెలియజేశారు. వైద్యాధికారి చిన్నారుల ఉత్సాహాన్ని అభినందించి,వారికి ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి ముఖ్యమైన సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సేవా భావనను పెంపొందించడమే కాకుండా,వైద్యుల సేవల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడిందన్నారు.ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున,ఏజీయం శ్రీ రియాజ్,కోఆర్డినేటర్ ప్రిస్కిల్లా,ఏవో గౌస్ బాషా, పాల్గొన్నారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీచర్లకు మరియు నారాయణ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




**కావలి పెన్ పవర్ జులై 1**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, పశ్చిమబెంగాల్ రెండవ ముఖ్యమంత్రి, ప్రజా వైద్యుడు డాక్టర్ బి సి రాయ్ జన్మదినము అయినా జులై 1వ తేదీని జాతీయ డాక్టర్స్ డే గా జరుపుకుంటామని ప్రముఖ వైద్యులు, కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో వైద్యుల పాత్ర ప్రముఖమైనదని అన్నారు. డాక్టర్ బీసీ రాయ్, డాక్టర్ కోట్నిస్, డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి లాంటి వైద్యులు పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు కృషి చేసారని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ యం ఏ ) రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ వైద్యాధికారులుగా స్వచ్ఛంద సేవలు అందిస్తున్న డాక్టర్ పాముూరు శ్రీధర్, డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు, డాక్టర్ టి రమ్యలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ రెడ్డి, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, జనిగర్ల మనోహర్, గొట్టిపాటి మనోరమ, జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, జీవితసభ్యులు పి సాయికుమార్, కె సాయిపవన్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ అధ్యక్షులుగా షేక్ ఖాదర్ బాషా ఎన్నిక.

**కావలి పెన్ పవర్ జులై 1**

కావలి పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ ల నిర్వాహకులు మంగళవారం స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి, షేక్. ఖాదర్ బాష ని, ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ ఈరోజు స్వచ్ఛంద సంస్థలు నా మీద గౌరవము తో వివిధ స్వచ్ఛంద సంస్థలకు గౌరవ అధ్యక్షులుగ ఏక గ్రీవముగ నన్ను ఎన్నుకోవడం, చాలా సంతోషంగ ఉన్నదని అన్నారు. నాబాధ్యతలను అంకిత భావము, నిజాయితీ తో నిర్వర్తిస్తానని అందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ, మొఘల్ సలీం బేగ్,మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాష, రత్నమ్మ ఫౌండేషన్, ఎంవీ ప్రసాద్ రావు, జాగో సేవా సంస్థ సయ్యద్ జమీర్, ఆపద్భాంధవ సేవా ట్రస్ట్, దామ మధుసూదన్ రావు,సాయి



చారిటబుల్ ట్రస్ట్ పొన్నగంటి మాధవి, ఎం పి జె రఫీ అహమ్మద్, టైం టు హెల్ప్ రమేష్,లోక్ సత్తా, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి,దివ్యాంగుల సేవా సంస్థ మాల్యాద్రి, విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ కిరణ్ కుమార్, విశ్రాంత లైబ్రరియన్, ప్రభాకర్, సామాజిక కార్యకర్త లు శారద, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించిన జగన్ మోహన్ రెడ్డి పర్యటనను ఆపలేరు.

### సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.

**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూలై 1**

కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను ఎవరు ఆపలేరని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి



మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాకతో అక్కడున్న ప్రజలను ఇబ్బంది పెట్టడం వైఎస్ఆర్సిపి పార్టీ ఉద్దేశం కాదని అన్నారు.నెల్లూరు సెంటర్ జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ములాఖత్ చేసేందుకు జగన్ మోహన్ రెడ్డి వస్తున్నారని తెలిపారు.కూటమీ ప్రభుత్వం వైసిపి నాయకులను ఎన్ని ఇబ్బందులు పెట్టిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి మూడవ తేదీ నెల్లూరుకి రావడం ఖాయమని కొనియాడారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎన్.డి.సి.సి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైకాపా పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,వైకాపా మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, పాదర్తి హరినాద్ రెడ్డి, ఎంపీపీలు కురుగొండ్ల ధనలక్ష్మి, పోలవరం రెడ్డి శేఖర్ రెడ్డి,జెడ్పిటిసి సన్నం ప్రస్మిల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ధార రవి,పాపారెడ్డి చంద్రారెడ్డి,సీనియర్ నాయకులు రామిరెడ్డి రాజారెడ్డి,వైకాపా రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ కటకం జయరామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు జన్మదిన వేడుకలు







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 1**

తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. వీరికి ఆలయ వేదపండితుల వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు అందించారు. శ్రీ కాళహస్తి పట్టణ తెదేపా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ అధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్ల బ్రెడ్ అందించారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

### మరో బాలికకు తీవ్ర గాయాలు






**పలమనేరు పెన్ పవర్ జులై 1**

నియోజకవర్గ పరిధి గంగవరం మండల కేంద్రంలోని తిరుపతి-బెంగళూరు బైపాస్ రోడ్డు గంగవరం ఫ్లైఓవర్ పై సోమవారం రాత్రి ఓద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న మస్తాన్(43) అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి మృతి చెందాడు.కాగా మృతుడు మస్తాన్ తో బాటు వెనుక కూర్చున్న మరో బాలిక తీవ్రంగా గాయపడింది.ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని మృతునితో బాటు బాలికను పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పలమనేరు పట్టణానికి చెందిన మస్తాన్ ఓ ప్రభుత్వరంగ బ్యాంకులో ఉద్యోగం చేసేవాడని,అతనికి భార్య ఓ కుమారుడు ఉన్నట్లు సమాచారం. అయితే ఈప్రమాదంపై పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## రంగినేని చెంచయ్య నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు

**శ్రీకాళహస్తి పెన్ పవర్ , జులై 1**

శ్రీకాళహస్తి నియోజకవర్గం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. పిలిస్తే పలికే నాయకుడు స్నేహబంధు ప్రతి ఒక్కరికి తన వంతు కృషి చేసే నాయకుడు రంగినేని చెంచయ్యనాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు.



## డిజిటల్ నర్వ్ సిస్టమ్ పనితీరును పరిశీలించిన జిల్లా అధికారులు



**కుప్పం పెన్ పవర్ జులై 01**

చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, కుప్పం నియోజకవర్గం నందు ప్రత్యేకంగా ప్రజల ఆరోగ్య నిమిత్తమై టాటా గ్రూప్ ఏర్పాటు చేసిన డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును స్టేట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కృష్ణ బాబు మంగళవారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి నందు నందు ఏర్పాటుచేసిన డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును ట్రయల్ రన్ చేశారు.కంగుంది పి.హెచ్సి నందు ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా పరిశీలించారు.దీని ద్వారా ప్రజలకు ఏవిధంగా వైద్య సౌకర్యాలు క్వాలిటీగా అందుతాయి అనేదానిపై ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలందరూ అభ ఐడి క్రియేట్ చేసుకుని ఈక్వాలిటీ ఆరోగ్య సేవలను ఉచితంగా పొందవలెనని అధికారులు తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి,షుగర్,గుండెజబ్బులు,క్యాన్సర్లు,థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్రీ వీరపాండ్యన్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,స్టేట్ వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, డీయెన్సీ ఐటీ మేనేజర్ కమలేష్, స్థానిక డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ.

### హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు

**కావలి పెన్ పవర్ - జులై 1**



నేడు కావలిలో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలందరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో బుధవారం సాయంత్రం 4 గంటలకి కాంశ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు నారాయణ,నిమ్మల రామానాయుడు, వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ హాజరవుతారని తెలిపారు. బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు జాతి ఆణిముత్యం,అన్నగారిన వర్గాల కోసం త్యాగం చేసి నిరాహార దీక్ష చేస్తూ అసువులు బాసిన వంగవీటి మోహన రంగా ని స్మరించుకుందాం అన్నారు. ఆయన త్యాగాలను స్మరిస్తూ కాపు నాయకులు ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణలో నియోజకవర్గంలోని ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎంఈఓ.



**కావలి పెన్ పవర్- జులై 1**

కావలి మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మలపెంట రోడ్డులో గల జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ ను మంగళవారం ఎంఈఓ వెంకటసుబ్బయ్య (2)తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణమును క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు ఇతర రికార్డులను తనిఖీ చేశారు. డొక్క సీతమ్మ పదకం ద్వారా మధ్యాహ్నం స్కూల్లో విద్యార్థులకు పెడుతున్న భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా నాణ్యతగా పెడుతున్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారని మంచి రుచికరంగా భోజనం ఉందని తెలిపారు. పిల్లలు చాలా ఆనందంగా తింటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మాధవరావు, పి.టి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూలై 1**

తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ కు నాయుడుపేట పట్టణానికి చెందిన తెలుగు యువత నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంలో నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, నాయుడుపేట పట్టణ తెలుగు యువత నాయకులు అందిలి పోలయ్య యాదవ్, ఇనుగుంట సుధీర్ యాదవ్ తదితరులు నరసింహ యాదవ్ కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వి.ఎస్. యూ లో రక్తదాన శిబిరం

**వెంకటాచలం, (పెన్ పవర్) జూలై0 1**

జాతీయ వైద్యుల దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం మరియు నోవా బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. సి.ఎస్. శ్రీనివాసరాజు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.....డాక్టర్స్ డేను పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన నోవా బ్లడ్ బ్యాంక్ మరియు ఎన్ఎస్ఎస్ విభాగాన్ని అభినందించారు. అంతేకాక, కరోనా అనంతరం సమాజంలో ఏర్పడిన ఆరోగ్యపరమైన మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు విశ్వవిద్యాలయానికి, అలాగే నోవా బ్లడ్ బ్యాంక్ అధినేత మోపూరు భాస్కర్ నాయుడు కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాసరాజు ని విశ్వవిద్యాలయ అధికారులు మరియు నోవా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అనంతరం రిజిస్ట్రార్ కె. సునీత మాట్లాడుతూ.... వైద్యులు సమాజానికి అత్యంత ముఖ్యమైన సేవలు



అందిస్తున్నారు. వారు ఆపద సమయంలో అహర్నిశలు శ్రమించి ప్రాణాలను కాపాడుతున్న త్యాగం అమూల్యమైనది. అలాంటి వైద్యుల సేవలను గుర్తిస్తూ ఈ రోజున రక్తదాన శిబిరం నిర్వహించడం ఒక గొప్ప కార్యక్రమం. రక్తదానం ద్వారా మీరు కూడా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం పొందుతున్నారు. ఇది ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం ఒక్కసారి చేయాల్సిన పుణ్య కార్యం అని పేర్కొన్నారు. ఈ రక్తదాన



శిబిరంలో వి.ఎస్.యు కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల, రావూస్ డిగ్రీ కళాశాల, కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలల నుండి సుమారు 80 మంది రక్తదాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్. విజయ , ఎన్ కోఆర్డినేటర్ ఉదయ్ శంకర్ అల్లం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.వి. సుబ్బారెడ్డి, విశ్వవిద్యాలయ పి.ఆర్.ఓ మణికంఠ, సుజాత, సి. కిరణ్మయి, శంకర్, ఎన్ఎస్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి సిజిఎస్టి కమిషనరేట్ 8వ వార్షికోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన శ్రీసిటీ ఎండీ**

**- పన్నుల చెల్లింపులలో అగ్రశ్రేణి సంస్థలుగా ఇసుజు మోటార్స్, మరికొన్ని సంస్థలకు అవార్డులు**






**శ్రీసిటీ, పెన్ పవర్,జూలై 01,**

తిరుపతిలోని సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (సిజిఎస్టి) కమిషనరేట్ పరిధిలో వస్తు సేవల పన్ను (జిఎస్టి) 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుపతి కార్యాలయ ఆవరణలో "సరళీకృత పన్నులు, పౌరుల సాధికారత" అనే థీమ్‌పై ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన అవార్డుల కార్యక్రమంలో పన్నుల చెల్లింపులలో అగ్రశ్రేణి సంస్థలుగా గుర్తించిన ఏడుగురిలో శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు అవార్డు దక్కింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తిరుపతి సి.జి.ఎస్.టి కమిషనరేట్ అదనపు కమిషనర్ ఆర్.దినకరన్ సమక్షంలో గుంటూరు సిజిఎస్టి ఆడిట్ కమిషనర్ పి.ఆనంద్ కుమార్ ఎంపిక చేసిన సంస్థలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన పన్ను విధానాల ద్వారా ఆర్థిక వృద్ధిని నడిపించడంలో పరిశ్రమల చురుకైన సహకారాన్ని ప్రశంసించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అత్యంత ముఖ్యమైన ఆర్థిక సంస్కరణలలో జిఎస్టి ఒకటిగా పేర్కొన్నారు. దీని ద్వారా 17 పన్నులు, 33 సెస్సులను ఏకీకృత చట్రంలోకి తెచ్చి 'ఒక దేశం, ఒక మార్కెట్' ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిందన్నారు. ఈ సంస్కరణ పారదర్శకతను పెంచిందని, గతంలో ఉన్న సంక్లిష్టతలు మరియు అవరోధాలను తొలగించిందని తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు అనుకూలమైన వ్యవస్థగా జి.ఎస్.టి మారిందన్నారు. సంస్థలు దీనిని మరింత ప్రోత్సహిస్తూ స్వావలంభన, ఆత్మనిర్భర భారత్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమానికి ఆహ్వానించినందుకు అధికారులకు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీసిటీ తరహా పారిశ్రామిక కేంద్రాలలో జి.ఎస్.టి కీలక పాత్రను డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. బాధ్యతాయుతమైన వ్యాపార వృద్ధికి వీలు కల్పించడంతో పాటు పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించడంలో జి.ఎస్.టి దోహదపడుతోందన్నారు. తిరుపతి కమిషనరేట్ పనితీరును ప్రశంసించారు. శ్రీసిటీ సంస్థకు అవార్డు రావడం ఇక్కడ స్థిరమైన అభివృద్ధి కేంద్రీకృత పర్యావరణ వ్యవస్థకు అద్దం పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. జి.ఎస్.టి అధికారులు మరియు పరిశ్రమ వర్గాల మధ్య మరింత బలమైన సహకారాన్ని కాంక్షిస్తూ భవిష్యత్తులో శ్రీసిటీలో జి.ఎస్.టి దినోత్సవ వేడుకను నిర్వహించాలని ప్రతిపాదించారు. ఇసుజు మోటార్స్‌తో పాటు, అమర రాజా ఎనర్జీ %ఇ% మొబిలిటీ, రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్, టీ టీ ఈ ఎలక్ట్రానిక్స్, ఎం ఎస్ ఆర్ ప్రాజెక్ట్స్, పి వి ఎస్ కెమికల్స్, లక్కీ4%ఏ% ఎగ్జిమ్స్ %ఇ% మినరల్స్ తదితర సంస్థలు అవార్డులు అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ వ్యాపార సంస్థల, పరిశ్రమల ప్రతినిధులు, టాక్స్ నిపుణులు పాల్గొన్నారు.

## 18 వ వార్డులో ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ

**రాష్ట్రంలో జోరుగా సంక్షేమం, అభివృద్ధి -వార్డు ఇంచార్జ్ శానం హరి**

**కావలి పెన్ పవర్ - జులై 1**



ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం తలుపు తట్టి మరి అవ్వ, తాతలకు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడంపై లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శానం హరి తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 6 గంటలకు వార్డులో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శానం హరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ప్రతినెల 1వ తేదీ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వృద్ధాప్య పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పేదలకు అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కావలి కనక పట్టణమే ధ్యేయంగా మా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పని చేస్తున్నారని ఇప్పటికే కావలి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతం చేద్దాం.

**ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.**

**కావలి పెన్ పవర్ - జులై 1**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి పట్టణ టీడీపీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలియపరుస్తూ ఇంటింటికి వెళ్దామని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే అభిప్రాయాలను సేకరిస్తూ మై టిడిపి యాప్ లో పొందుపరచాలని తెలిపారు. బూత్ లెవెల్ లోని కార్యకర్తలు,



ఇంచార్జిలు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, యూనిట్ ఇన్చార్యులు క్లస్టర్ ఇంచార్జిలు వారికి సహకారం అందించాలని తెలిపారు. జూలై 2వ తేదీ బుధవారం కావలి పట్టణంలోని 15వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నానని, డోర్ టు డోర్ తిరిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## జులై 2న కుప్పం విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి!

**జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు పెన్ పవర్ జులై 01:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జూలై 2న కుప్పంకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక పేర్కొన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా జూలై 2న మ 12:30 గం.లకు శాంతిపురం మండలం తుంసి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనంతరం మ 12.50 గం.లకు తుంసి లోని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణం చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ వేదిక వద్ద పలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాల అనంతరం ఎం ఓ యూ లు కుదుర్చుకోవడం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లు పరిశీలిస్తారన్నారు. బహిరంగ సభ అనంతరం సా.4.30 గం.లకు శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లి చేరుకొని ఇంటింటికి పర్యటించనున్నారని తెలిపారు.తదుపరి సాయంత్రం 7.05 గం.లకు ముఖ్యమంత్రి నివాసం చేరుకును రాత్రి బస చేస్తారన్నారు. కార్యక్రమంలో రెండవ రోజైన జూలై 3 న గురువారం ఉ.10:30 గం.లకు కుప్పం ఏరియా హాస్పిటల్ చేరుకొని టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించనున్నారని, అనంతరం మ. 12.15 గం.లకు ముఖ్యమంత్రి స్వగృహం చేరుకొని అధికారిక సమీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమాలను ముగించుకొని సా 4.10 గం.లకు తుమ్మిసి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని బెంగళూరు తిరుగు ప్రయాణం అవుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో అధికారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయండి**

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం పెన్ పవర్ జులై 01**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై నెల2,3 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని, ఆయన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా కార్యక్రమాలను జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం కడ పిడి కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు,జే సి జి. విద్యాధరితో కలసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత అధికారులు విధులు సక్రంగా నిర్వహించాలని తెలిపారు. బహిరంగ సభ నందు వచ్చిన ప్రజలకు త్రాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్, బహిరంగ సభ, కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఇంటింటి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జూలై నెల రెండో తేదీన బహిరంగ సభలో పాల్గొంటారు.పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. కొత్తగా మంజూరైన పించన్లు పంపిణీ చేస్తారు. వివిధ శాఖల ద్వారా వివిధ పథకాల కోసం బ్యాంకులు మంజూరు చేసిన సబ్సిడీ రుణాలకు సబంధించిన చెక్కులు పంపిణీ చేస్తారు. ఏస్ ఇండస్ట్రీస్,ఈ రాయిస్, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనే కంపెనీలతో కడా తరపున ఎంవోయూలు కుదుర్చుకుంటారు. వీటిలో ఏస్ ఇండస్ట్రీస్ అనేది పాల ద్వారా మెడిసన్కు సంబంధించిన ఉత్పత్తుల కంపెనీ కాగా, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనేది సోయా గింజల ద్వారా ఆహార ఉత్పత్తుల కంపెనీ. ఇక ఈ రాయిస్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కంపెనీ. ఈ కంపెనీ ద్వారా 10 ఎలక్ట్రిక్ ఆటోలను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ప్రత్యేక ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు,సబ్సిడీ మీద అందిస్తున్న ఎలక్ట్రిక్ సైకిళ్లు పంపిణీ చేయనున్నారు.ఎస్ పి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న హెలిప్యాడ్,తుంశీ ఏ పి మోడెల్ స్కూల్, తదితర ప్రాంతాలలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంటింటి సర్వేలో మంచి ఫ్లడ్ లైట్స్,పటిష్టమైన భారికేడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.ఈ కార్యక్రమంలో శాఖల ఉన్నతా ధికారులు తదితరులు పాల్గొన్నారు.